Telugu vratalu -
www.greatertelugu.com

# సరస్వతీ వ్రతకల్పము

ఇంటిలో ఈశాన్య మూలలో స్థలమును శుద్ధి చేసి, అలికి, బియ్యపు పిండితో గాని, రంగుల చూర్ణములతో గాని, ముగ్గులు పెట్టి, దైవస్థాపన నిమిత్తమై ఒక పీటను వేయాలి. పీట మరీ ఎత్తుగాగాని, మరీ పల్లముగా గానీ ఉండకూడదు. పిదప ఆ పీటకు కూడా చక్కగా పసుపురాసి, కుంకుమతో బొట్టుపెట్టి, వరి పిండి (బియ్యపుపిండి) తో ముగ్గు వేయాలి. సాధారణంగా అష్టదళపద్మాన్నే వేస్తారు. పూజ చేసేవారు తూర్పుముఖంగా కూర్చోవాలి. ఏ దైవాన్ని పూజింజబోతున్నారో ఆ దైవంయొక్క ప్రతిమనుగాని, చిత్రపటమునుగాని ఆ పీటపై ఉంచాలి. ముందుగా పసుపుతో గణపతిని తయారు చేసి (పసుపును షుమారు అంగుళం సైజులో త్రికోణ ఆకృతిలో ముద్దగాచేసి), దానికి కుంకుమ బొట్టు పెట్టి, పిదప ఒక పళ్ళెంలోగాని, క్రొత్త తుండుగుడ్డమీదగాని బియ్యం పోసిదానిపైఒకతమలపాకునుంచి, అందు పసుపు గణపతినుంచి అగరువత్తులు వెలిగించాలి. ఇపుడు ఈ సరస్వతీ పూజకు కావలసిన వస్తువులను అమర్చుకోవాలి. దీపారాధన నైఋతి దిశలో చేయవలెను.

పూజకు కావలసిన వస్తువులు-దీపారాధన విధానము :దీపారాధన చేయుటకు కుంది (ప్రమిద) వెండిదిగాని, ఇత్తడిదిగాని, మట్టిదిగాని వాడవచ్చును. కుందిలో 3 అడ్డవత్తులు 1 కుంభ వత్తి (మధ్యలో) వేసి నూనెతో తడుపవలెను. ఇంకొక అడ్డవత్తి నూనెతో తడిపి ఏకహారతిలో (కర్పూర హారతికి వాడే వస్తువు) వేసి ముందుగా ఏకహారతిలో వేసిన వత్తిని అగ్గిపుల్లతో వెలిగించి, వెలిగించిన వత్తితో కుందిలోని 1 అడ్డవత్తి 1 కుంభవత్తి వెలిగించవలెను. తర్వాత చేయి కడుక్కుని నూనె కుంది నిండావేసి పిదప ఆ కుందికి మూడు చోట్ల కుంకుమ అలంకారము చేయవలెను. తర్వాత అక్షతలు వేసి దీపారాధనను లక్ష్మీస్వరూపముగా భావించి నమస్కారము చేయవలెను. కుందిలో మిగిలిన రెండు అడ్డవత్తులు పూజా సమయంలో ధూపము చూపిన తరువాత దీపము చూపించుటకు వాడవలెను. దీపారాధనకు నువ్వులనూనెగాని, కొబ్బరినూనెగాని, ఆవునెయ్యిగాని వాడవచ్చును. మనము ఆచమనము చేసినటువంటి పంచపాత్రలోని నీళ్లు దేవుని పూజకు వినియోగించరాదు. పూజకు విడిగా ఒకగ్లాసుగాని, చెంబుగాని తీసుకొని దానిలో శుద్ధ జలమును పోసి ఆ చెంబునకు కలశారాధన చేసి ఆ నీళ్లు మాత్రమే దేవుని పూజకు ఉపయోగించవలెను.

Telugu vratalu - www.greatertelugu.com


శ్రీ సరస్వతి వ్రత పూజకు తీసుకొనవలసిన ముఖ్య వస్తువులు : సరస్వతీదేవి బొమ్మ లేదాచిత్రపటము రెండూ కానిచో బంగారుకాని, వెండితోకాని చేసిన కాసు. ధూపమునకు సాంబ్రాణి, అగరుబత్తి, కుందిలు, అగ్గిపెట్టె, ఆవునెయ్యి, పత్తితో చేసిన వత్తులు, అక్షతలు (పసుపుతో కలిపిన బియ్యం కొద్దిగా), పసుపు, కుంకుమ, పువ్వులు, గంధం, హారతికర్పూరము,కొబ్బరికాయలు,పళ్ళుమరియునివేదనకుస్త్రీదేవతారాధనకుప్రత్యేకంగా చలిమిడి,పానకం,వడపప్పుముఖ్యంగాచేయవలసియుండును,(పానకంఅనగా శుద్ధమైన నీటిలోబెల్లం,ఏలక్కాయపొడి,మిరియాలపొడికలుపవలెనువడపప్పుఅనగాపెసరపప్పును శుభ్రము చేసి నీటితో నానబెట్టి నానిన పప్పును విడిగా తీసి పెట్టుకొనవలెను) మరియు మహానైవేద్యము కొరకు మంచి భక్ష్యములతో, పిండివంటలతో కూడిన భోజనము తయారుచేసి పెట్టుకొనవలెను.

పిమ్మట యజమానులు (పూజచేసేవారు) ఈ దిగువ కేశవనామాలను స్మరిస్తూ ఆచమనం చేయాలి. ఈ నామములు మొత్తం 24 కలవు.

1. 'ఓం కేశవాయ స్వాహా' అని చెప్పుకుని చేతిలో నీరు తీసుకొని లోనికి తీసుకోవాలి.

2. 'ఓం నారాయణాయ స్వాహా' అనుకుని ఒకసారి

3. 'ఓం మాధవాయ స్వాహా' అనుకుని ఒకసారి జలమును పుచ్చుకోవలెను. తరువాత

4. 'ఓం గోవిందాయ నమః' అని చేతులు కడుగుకోవాలి.

5.'విష్ణవేనమః'అనుకుంటూనీళ్ళుత్రాగి,మధ్యవ్రేలు,బొటనవ్రేళ్లతో కళ్లు తుడుచుకోవాలి.

6. 'ఓం మధుసూదనాయ నమః' అని పై పెదవిని కుడినుంచి ఎడమకి నిమురుకోవాలి.

7. 'ఓం త్రివిక్రమాయ నమః' క్రింది పెదవిని కుడినుంచి ఎడమకి నిమురుకోవాలి.

8,9. 'ఓం వామనాయ నమః' 'ఓం శ్రీధరాయ నమః' ఈ రెండు నామాలు స్మరిస్తూ తలపై కొంచెం నీళ్లు చల్లుకోవాలి.

10. ఓం హృషీకేశాయ నమః ఎడమ చేతితో నీళ్లు చల్లాలి.

11. ఓం పద్మనాభాయ నమః పాదాలపై ఒక్కొక్క చుక్క నీరు చల్లుకోవాలి.

12. ఓం దామోదరాయ నమః శిరస్సుపై జలమును ప్రోక్షించుకోవలెను.

13. ఓం సంకర్షణాయ నమః చేతివ్రేళ్లు గిన్నెలా వుంచి గడ్డము తుడుచుకోవలెను.

14. ఓం వాసుదేవాయ నమః వ్రేళ్లతో ముక్కును వదులుగా పట్టుకోవలెను.

15,16. ఓం ప్రద్యుమ్నాయ నమః ఓం అనిరుద్ధాయ నమః నేత్రాలు తాకవలెను.

Telugu vratalu -
www.greatertelugu.com


17,18. ఓం పురుషోత్తమాయ నమః ఓం అధోక్షజాయ నమః రెండు చెవులూ తాకవలెను.

19,20. ఓం నారసింహాయ నమః ఓం అచ్యుతాయ నమః బొడ్డును స్పృశించవలెను.

21. ఓం జనార్దనాయ నమః చేతి(వ్రేళ్లతో వక్ష స్థలం, హృదయం తాకవలెను.

22. ఓం ఉపేంద్రాయ నమః చేతి కొనతో శిరస్సు తాకవలెను.

23,24.ఓం హరయే నమః ఓం శ్రీకృష్ణాయ నమః కుడి ముూపురమును ఎడమ చేతితోను, ఎడమ ముూపురమును కుడిచేతిఆచమనము చేసిన తరువాత వెంటనే సంకల్పము చెప్పుకోవలెను.ఆచమనము అయిన తరువాత, కొంచెం నీరు చేతిలో పోసుకుని నేలపై చిలకరించుతూ ఈ శ్లోకము పఠించవలెను.

శ్లో॥ ఉత్తిష్ఠంతు భూత పిశాచాః యేతే భూమిభారకాః
యేతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

ప్రాణాయామ్య : ఓం భూః - ఓం భువః ఓం సువః - ఓం మహః - ఓం జనః ఓం తపః - ఓగ్ ం సత్యం - ఓం తత్ సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహీధియోయోనః ప్రచోదయాత్ - ఓం ఆపోజ్యోతిరసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం అని సంకల్పము చెప్పుకొనవలెను.

సంకల్పము : మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభన ముహూర్తే ఆద్య బ్రహ్మణః (ఇక్కడ శ్రీ మహావిష్ణో రాజ్ఞయా అని కూడా చెప్పవచ్చు) ద్వితీయ పరార్థే శ్వేత వరాహ కల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూ ద్వీపే భరతవర్షే భరత ఖండే మేరోర్దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే (మనకు శ్రీశైలము ప్రధాన క్షేత్రము కావున మనము శ్రీశైలమునకు ఏ దిక్కున ఉన్నామో ఆ దిక్కు చెప్పుకొనవలెను), కృష్ణా గోదావర్యోః మధ్యప్రదేశే (మనం ఏఏ నదులకు మధ్యన ఉన్నామో ఆయా నదుల పేర్లు చెప్పుకొనవలెను), శోభన గృహే (అద్దె ఇల్లు అయినచో వసతిగృహే అనియు, సొంత ఇల్లయినచో స్వగృహే అనియు చెప్పుకొనవలెను), సమస్తదేవతా బ్రాహ్మణ హరిహార సన్నిధౌ అస్మిన్ వర్తమానే వ్యావహారిక చాంద్రమానేన .......సంవత్సరే, (ఇక్కడ తెలుగు సంవత్సరమును అంటే పూజ చేయునపుడు ఏ సంవత్సరము జరుగుచున్నదో ఆ సంవత్సరము యొక్క పేరును చెప్పుకోవలెను),........అయనే, (సంవత్సరమునకు రెండు అయనములు-ఉత్తరాయణము, దక్షిణాయనము. జనవరి 15 మకర సంక్రమణం మొదలు జూలై 14 కర్కాటక సంక్రమణం వరకు ఉత్తరాయణము,

Telugu vratalu - www.greatertelugu.com


జూలై 15 కర్కాటక సంక్రమణం నుండి మరల జనవరి 14 పెద్దపండుగ అనగా మకర సంక్రమణంవరకుదక్షిణాయనం.పూజచేయునపుడుఏఆయనముజరుగుచున్నదో దానిని చెప్పవలెను)......ఋతుః,(వసంత, గ్రీష్మ, వర్ష మొ॥ ఋతువులలో పూజ సమయములో జరుగుచున్న ఋతువు పేరు) ........మాసే, (చైత్ర, వైశాఖ మొ॥ పన్నెండు మాసములలో పూజ సమయములో జరుగుచున్న మాసం పేరు) .....పక్షే, (నెలకు రెండు పక్షములు పౌర్ణమికి ముందు శుక్లపక్షము, అమావాస్యకు ముందు కృష్ణపక్షములు వీటిలో పూజ జరుగుచున్న సమయమున గల పక్షము పేరు) .....తిథౌ,(ఆరోజు తిథి)....వాసరే(ఆరోజు ఏ వారమనదీ చెప్పుకొని) శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణే ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ మమ ఉపాత్త సమస్త దురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం పురుషులైనచో శ్రీమాన్ ...గోత్రస్య..... నామధేయః, శ్రీమత్యః, గోత్రస్య, నామధేయస్య అనియు, స్త్రీలైనచో శ్రీమతి, గోత్రవతి, నామధేయవతి, శ్రీమత్యాః, గోత్రవత్యాః, నామధేయవత్యాః అనియు (పూజచేయువారి గోత్రము, నామము చెప్పి) నామధేయస్యః ధర్మపత్నీ సమేతస్య (పురుషులైనచో) మమ సహకుటుంబస్య,క్షేమ స్థైర్య వీర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం, మమ ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం, పుత్రపౌత్రాభి వృద్ధ్యర్థం సకలవిధ మనోవాంఛాఫలసిద్ధ్యర్థం, సర్వాభీష్ట సిద్ధ్యర్థం అని (స్త్రీలు మాత్రము పూజ చేసుకొనునపుడు) అఖండిత సర్వవిధ సుఖసౌభాగ్య సంతతి ఆయుః ఆరోగ్య ఐశ్వర్యాః అభివృద్ధ్యర్థం అని (దంపతులు కూర్చొని చేసుకొనునపుడు) శ్రీ సరస్వతీ దేవతా ముద్దిశ్య సరస్వతీ దేవతా ప్రీత్యర్థం (ఏ దేవుని పూజించుచున్నామో ఆ దేవునియొక్క పేరు చెప్పుకొని) కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి (నాకు తోచిన రీతిలో, నాకు తోచిన నియమములతో, నాకు తోచిన విధముగా, భక్తి శ్రద్ధలతోసమర్పించుకొంటున్న పూజ) ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే. తదంగ కలశపూజాం కరిష్యే ॥ పిదప కలశారాధనను చేయవలెను.

**కలశపూజను గూర్చిన వివరణ :** వెండి, రాగి, లేక కంచు గ్లాసులు (లేదా పంచపాత్రలు) రెండింటిలో శుద్ధ జలమును తీసుకొని ఒకదానియందు ఉద్ధరిణిని, రెండవదానియందు అక్షతలు, తమలపాకు, పువ్వు ఉంచుకొనవలెను. రెండవపాత్రకు బయట మూడు వైపులా గంధమును వ్రాసి కుంకమను అద్దవలెను. ఇట్లు చేయునపుడు గ్లాసును గుండ్రముగా త్రిప్పుచూ గంధమును గాని, కుంకుమనుగాని పూయరాదు.

Telugu vratalu -
www.greatertelugu.com


గంధమును ఉంగరపు వేలితో పూయవలెను. కుంకుమ అక్షతలు వగైరా బొటన, మధ్య, ఉంగరపువ్రేళ్లనుకలిపిసమర్పించవలెను. యజమానులు (ఒక్క రైతే ఒకరు, దంపతులైతే ఇద్దరూను)ఆ కలశాన్ని కుడిచేతితో మూసివుంచి, ఇలా అనుకోవాలి. ఈవిధముగా కలశమునుతయారుచేసి పూజను చేయునపుడు మొదటగా ఈ శ్లోకమును చదువవలెను.

మం॥ కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రస్సమాశ్శ్రితః
మూలే తత్ర స్థితో బ్రహ్మమధ్యేమాతృ గణాస్మృతాః ॥
ఋగ్వేదో థ యజుర్వేదస్సామవేదోహ్యథర్వణః
అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః
శ్లో॥ గంగైచ యమునేచైవ గోదావరి, సరస్వతీ,
నర్మదా సింధు కావేర్యో జలేస్మిన్ సన్నిధిం కురు ॥

ఇక్కడ ఇలా శ్లోకము ముగిసిన తరువాత ఆయాతు శ్రీ సరస్వతీ దేవతా (ఏ దేవుని పూజైతేచేస్తున్నామోఆదేవునిపేరును చెప్పవలెను) పూజార్థం మమ దురితక్షయకారకాః కలశోదకేన ఓం దేవం సంప్రోక్ష్య (కలశమందలి ఉదకమును దేవునిపై చల్లాలి), ఓం ఆత్మానం సంప్రోక్ష్య అని (ఆ నీటిని తనపై చల్లుకోవాలి) ఓం పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య (పూజాద్రవ్యములపై కూడా చల్లాలి) కలశమందలి నీటిని పై మంత్రం చదువుతూ పువ్వుతోగాని, ఆకుతోగానీ చల్లాలి.

అథః ధ్యానం : శ్లో॥ పుస్తకేతుయలోదేవి క్రీడతే పరమార్థతః - తత్ర తత్ర ప్రకుర్వీత ధ్యానమావానాదికంధ్యానమేవంప్రకుర్వీత సాధవో విజితేంద్రియః ప్రణవాసనమారూఢం తదర్థత్వేన నిశ్చితాంఅంకుశంచాక్షసూత్రంచ పాశం వీణాంచ ధారిణీమ్ముకాహార సమాయుక్తం మోదరూపాం మనోహరామ్ సితేన దర్పణాభేన వస్త్రేణో పరిభూషితాః సుస్తనేవేదవేద్యాంచచంద్రార్థకృతశేఖరామ్జటాకలాసంయుక్తాంపూర్ణచంద్ర నిభాననామ్ త్రిలోచనాం మహాదేవీ స్వర్ణ నూపుర ధారిణీమ్ కటకై స్వర్ణరత్నా ద్యైర్ము క్తావలయ భూషితాం, కంబుకంఠీం సుతామ్రోష్ఠీం సర్వాభరణ భూషితామ్కేయూరైర్మేఖలాద్యైశ్చ ద్యోతయంతీ జగత్రయమ్ శబ్ద బ్రహ్మాత్మికాం దేవీ ధ్యాన కర్మ సమాహితః

ఓం శ్రీ సరస్వతీ దేవ్యైనమః ధ్యాయామి అని శ్రీ సరస్వతీ దేవిని ధ్యానం చేయవలెను. పిమ్మట షోడశోపచార పూజ చేయవలెను.

Telugu vratalu -
www.greatertelugu.com


షోడశోపచారములనగా ఆవాహన, ఆసనం, అర్ఘ్యం, పాద్యం, ఆచమనీయం, స్నానం, వస్త్రం,యజ్ఞోపవీతం,గంధం,పుష్పం,ధూపం,దీపం,నైవేద్యం,తాంబూలం,నమస్కారం, ప్రదక్షిణములు మొదలగునవి.

ఆవాహనం : అత్రాగచ్ఛ జగద్వంద్యే సర్వలోకైక పూజితే,

మయాకృతా మిమాం పూజాం గృహాణ జగదీశ్వరీ ॥

సరస్వత్యై నమః - ఆవాహయామి ఆవాహనార్థం అక్షతాం సమర్పయామి అనగా మనస్ఫూర్తిగా దేవిని మన ఇంట్లోకి ఆహ్వానించడం. అట్లు మనస్సున స్మరిస్తూ అక్షతలు సరస్వతీదేవిపై వేయవలెను.

ఆసనం : అనేక రత్న సంయుక్తం సువర్ణేన విరాజితం,

ముక్తామణ్యంచితంచారు చాసనం తే దదామ్యహం ॥

సరస్వత్యై నమః - ఆసనం సమర్పయామి నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి. సింహాసనార్థం అక్షతాం సమర్పయామి.దేవికూర్చుండుటకై మంచిబంగరుపీట వేసినట్లు అనుకుంటూ అక్షతలు వేయవలెను.

పాద్యం : గంధపుష్పాక్షతై స్సార్థం శుద్ధతోయేన సంయుతం,

శుద్ధస్ఫటిక తుల్యాంగి పాద్యం తే ప్రతిగృహ్యతాం ॥

సరస్వత్యైనమః-పాద్యంసమర్పయామిఅనుచుదేవికాళ్లుకడుగుకొనుటకునీరు ఇస్తున్నామనిమనసునఅనుకుంటూపువ్వుతోపంచపాత్రలోనినీరుఉద్ధరిణెతో వదలవలెను.

అర్ఘ్యం : భక్తాభీష్టప్రదే దేవీ దేవదేవాది వందితే,

ధాతృప్రియే జగద్ధాత్రి దదామ్యర్ఘ్యం గృహాణ మే ॥

సరస్వత్యై నమః - అర్ఘ్యం సమర్పయామి అని దేవి చేతులు కడుగుకొనుటకై నీళ్ళిస్తున్నామని మనసున తలుస్తూ, ఉద్ధరిణితో నీరు వేరొక గిన్నెలో వదలవలయును.

ఆచమనీయం : పూర్ణచంద్ర సమానాభే కోటిసూర్య సమప్రభే,

భక్త్యా సమర్పితం వాణీ గృహాణాచమనీయకం ॥

సరస్వత్యై నమః - ఆచమనీయం సమర్పయామి అని దేవి ముఖము కడుగుకొనుటకై నీళ్ళిస్తున్నామని మనమున తలుస్తూ పైన చెప్పిన పాత్రలో ఉద్ధరిణెతో ఒకమారు నీరు వదలవలెను.

సూచన : అర్ఘ్యం, పాద్యం, ఆచమనం మొదలగు వాటికి ఉద్ధరిణెతో నీరు వేరొక పాత్రలో వదలవలెను. అరివేణంలో వదలరాదు.

Telugu vratalu -
www.greatertelugu.com


మధుపర్కం : కమలభువనజాయే కోటిసూర్య ప్రకాశే
విశదశుచివిలాసే కోమలాకారయుక్తే
దధిమధుఘృతయుక్తం క్షీరరంభాఫలాఢ్యం
సురుచిర మధుపర్కం గృహ్యతాం దేవవంద్యే ॥

సరస్వత్యై నమః - మధుపర్కం సమర్పయామి అని సరస్వతీదేవికి స్నానం చేయుటకు వస్త్రమిచ్చుచున్నామని తలుస్తూ, ఈ మధుపర్కంను ఆయన ప్రతిమకు అద్దవలెను. (ప్రత్తిని పెద్దబొట్టుబిళ్ళ సైజులో గుండ్రముగా చేసి నీటిలో తడిపి ఆపైన రెండువైపులా పసుపులో అద్ది ఉంచుకొన్నదాన్ని మధుపర్కం అంటారు).

పంచామృత స్నానం : దధిక్షీరఘృతోపేతం శర్కరా మధుసంయుతం,
పంచామృతస్నాన మిదం స్వీకురుష్వ మహేశ్వరి ॥

సరస్వత్యై నమః - పంచామృతస్నానం సమర్పయామి అని స్నానమునకు పంచామృతములతో కూడిన నీరు ఇచ్చునట్లు భావించి ఆవునెయ్యి, ఆవుపాలు, ఆవు పెరుగు, తేనె, పంచదార కలిపిన పంచామృతమును దేవిపై ఉద్ధరిణితో చల్లవలెను.

శుద్ధోదకస్నానం : శుద్ధోదకేన సుస్నానం కర్తవ్యం విధిపూర్వకం,
సువర్ణకలశానీతై ర్నానాగంధ సువాసితైః ॥

సరస్వత్యై నమః - శుద్ధోదక స్నానం సమర్పయామి అని పంచపాత్రలోని శుద్ధ నీటిని పువ్వుతో సరస్వతీదేవిపై చల్లవలెను.

వస్త్రయుగ్మం : శుక్ల వస్త్రద్వయం దేవీ కోమలం కుటిలాలకే,
మయి ప్రీత్యా త్వయా వాణి బ్రహ్మాణీ ప్రతిగృహ్యతాం ॥

సరస్వత్యైనమః- వస్త్రయుగ్మంసమర్పయామిఅని వస్త్రమును (ప్రత్తిని పెద్దబొట్టుబిళ్ళ సైజులో గుండ్రముగా చేసి నీటిలో తడిపి ఆపైన రెండువైపులా పసుపులో అద్ది ఉంచుకొన్నదాన్ని వస్త్రయుగ్మం అంటారు) దేవియొక్క ప్రతిమకు అద్దవలెను.

యజ్ఞోపవీతం : శబ్దబ్రహ్మాత్మికే దేవీ శబ్దశాస్త్ర కృతాలయే,
బ్రహ్మసూత్రం గృహాణ త్వం బ్రహ్మశక్రాది పూజితే ॥

సరస్వత్యై నమః - యజ్ఞోపవీతం సమర్పయామి అని ప్రత్తిని తీసుకొని పసుపుచేత్తో బొటన వ్రేలు, మధ్య వ్రేలితో మధ్య మధ్య నలుపుతూ పొడవుగా చేసి, కుంకుమ అద్దవలెను. దీనిని దేవిపై వుంచవలెను.

Telugu vratalu -
www.greatertelugu.com

ఆభరణాదీన్ : కటకమకుటహారై ర్నూపురై రంగదాద్యై
ర్వివిధసుమణియుక్తై ర్మేఖలా రత్నహారైః ॥
కమలదళవిలాసే కామదే సంగృహీష్వ
ప్రకటిత కరుణార్ద్రే భూషితేః భూషణాని ॥
సరస్వత్యై నమః - ఆభరణాని సమర్పయామి అనుచు దేవికై ఏవేని బంగారు లేదా వెండితో చేసిన స్త్రీలు ధరించెడు ఆభరణములు చేయించినచో అలంకరించవచ్చును. లేదాపసుపు, కుంకుమ, అక్షతలు, పువ్వులు సరస్వతీదేవిపై వేసి నమస్కరించవచ్చును.
గంధం : కటక మకుటహారై ర్నూపురైరంగదాద్యైర్విధ సుమణియుక్తైర్మేఖలా రత్నహారైఃకమలదళవిలాసేకామదేసంగృహీష్వ ప్రకటిత కరుణార్ద్రే భూరితౌ భూషణాని ఆభరణానిచ, చందనాగరు కస్తూరీ కర్పూరాద్యైశ్చ సంయుతం, గంధం గృహాణ వర దేవి విధిపత్నీ ర్నమోస్తుతే ॥
సరస్వత్యై నమః - గంధం సమర్పయామి అని గంధమును రెండు మూడు చుక్కలు దేవిపై చల్లవలెను.
అక్షతలు : అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలియాన్ తండుల నిర్మితాన్
గృహాణ వరదే దేవి బ్రహ్మశక్తి శ్శుభాత్మకాన్ ॥
సరస్వత్యై నమః - అక్షతాన్ సమర్పయామి అని కొద్ది అక్షతలను తీసుకొని (పసుపు కలిపిన బియ్యమును) సరస్వతీదేవిపై చల్లవలెను.
పుష్పపూజ : మందారాది సుపుష్పైశ్చ మల్లికాభిర్మనోహరైః,
కరవీరై ర్మనోరమ్యై ర్వకులైః కేతకై శ్శుభైః,
పున్నాగైర్జాతికుసుమై ర్మందారైశ్చ సుశోభితైః,
నీలోత్పలైః శుభై శ్చాన్యై స్తత్కాల తరుసంభవైః,
కల్పితాని చ మాల్యాని గృహా ణామరవందితే.
సరస్వత్యై నమః - పుష్పైః పూజయామి అని వివిధ రకములైన పువ్వులతో సరస్వతీదేవిని పూజించవలెను. పిమ్మట అథాంగపూజను ప్రారంభించవలెను. ఒక్కొక్క నామమును చదువుచున్నపుడు పువ్వులు, పసుపు లేదా కుంకుమతో పూజించవచ్చును.

Telugu vratalu -
www.greatertelugu.com


**అథాంగ పూజా**

ఓం బ్రహ్మణ్యై నమః పాదౌ పూజయామి; ఓం బ్రహ్మణ్యమూర్తయే నమః గుల్ఫౌపూజయామి;ఓంజగత్స్వరూపిణ్యైనమఃజంఘౌపూజయామి; ఓంజగదాద్యాయైనమఃజానూనీపూజయామి;ఓంచారువిలాసిన్యైనమఃఊరూపూజయామి; ఓంకమలభూమయేనమఃకటింపూజయామి;ఓంజన్మహీనాయైనమఃజఘనంపూజయామి; ఓంగంభీరనాభయేనమఃనాభింపూజయామి;ఓంహరిపూజ్యాయైనమఃఉదరంపూజయామి; ఓం లోకమాత్రేనమఃస్తనౌపూజయామి;ఓం గానవిచక్షణాయై నమః కంఠం పూజయామి; ఓం స్కందప్రపూజ్యాయై నమః స్కందౌ పూజయామి; ఓం ఘనబాహవే నమః బాహూపూజయామి; ఓం పుస్తకధారిణ్యై నమః హస్తౌ పూజయామి; ఓంశ్రోత్రియబంధవేనమఃశ్రోత్రేపుజయామి;ఓంవేదస్వరూపాయైనమఃవక్త్రంపూజయామి; ఓంసునాసిన్యైనమఃనాసికాంపూజయామి; ఓంబింబసమానోష్ఠ్యైనమఃఓష్ఠౌపూజయామి; ఓం కమలచక్షుసే నమః నేత్రే పూజయామి; ఓంతిలకధారిణ్యైనమఃఫాలంపూజయామి; ఓంచంద్రమూర్తయేనమఃచికురాన్పూజయామి;ఓంసర్వప్రదాయైనమఃముఖంపూజయామి; ఓం శ్రీ సరస్వత్యై నమః శిరః పూజయామి; ఓం బ్రహ్మరూపిణ్యై నమః సర్వాణ్యంగాని పూజయామి.పిమ్మట క్రింది అష్టోత్తర శతనామ (108 నామములతో కూడిన) పూజను చేయవలెను. ఇది కూడా ఒక్కొక్క నామమును చదువుచున్నపుడు పువ్వులు, పసుపు లేదా కుంకుమతో పూజించవలెను.

**శ్రీ సరస్వత్యష్టోత్తర శతనామావళిః**

ఓం సరస్వత్యై నమః ఓం సురసాయై నమః ఓం శాస్త్రరూపిణ్యై నమః
ఓం మహాభద్రాయై నమః ఓం దేవ్యై నమః ఓం శుంభాసురప్రమదిన్యై నమః
ఓం మహామాయాయై నమః ఓం దివ్యాలంకారభూషితాయై నమః ఓం శుభదాయై నమః
ఓం వరప్రదాయై నమః ఓం వాగ్దేవ్యై నమః40 ఓం సర్వాత్మికాయై నమః
ఓం పద్మనిలయాయై నమః ఓం వసుధాయ్యై నమః ఓంరక్తబీజనిహంత్ర్యై నమః
ఓం పద్మాక్ష్యై నమః ఓం తీవ్రాయై నమః ఓం చాముండాయై నమః
ఓం పద్మవక్త్రాయై నమః ఓం మహాభద్రాయై నమః ఓం అంబికాయై నమః
ఓంశివానుజాయై నమః ఓం మహాబలాయై నమః ఓం ముణ్డకాయప్రహరణాయై నమః80
ఓం పుస్తకధృతే నమః ఓం భోగదాయై నమః ఓం ధూమ్రలోచనమర్దనాయై నమః
ఓం జ్ఞానసముద్రాయై నమః 10 ఓం భారత్యై నమః ఓం సర్వదేవస్తుతాయై నమః

Telugu vratalu -
www.greatertelugu.com


ఓం రమాయై నమః ఓం భామాయై నమః ఓం సౌమ్యాయై నమః

ఓం పరాయై నమః ఓం గోవిందాయై నమః ఓం సురాసురనమస్కృతాయై నమః

ఓం కామరూపాయై నమః ఓం గోమత్యై నమః ఓం కాళరాత్ర్యై నమః

ఓం మహావిద్యాయై నమః ఓం శివాయై నమః 50 ఓం కలాధారాయై నమః

ఓం మహాపాతకనాశిన్యై నమః ఓం జటిలాయై నమః ఓం రూపసౌభాగ్యదాయిన్యై నమః

ఓం మహాశ్రయాయై నమః ఓం వింధ్యవాసాయై నమః ఓం వాగ్దేవ్యై నమః

ఓం మాలిన్యై నమః ఓం వింధ్యాచలవిరాజితాయై నమః ఓం వరారోహాయై నమః

ఓం మహాభోగాయై నమః ఓం చండికాయై నమః ఓం వారాహ్యై నమః 90

ఓం మహాభుజాయై నమః ఓం వైష్ణవ్యై నమః ఓం వారిజాసనాయై నమః

ఓం మహాభాగ్యాయై నమః 20 ఓం బ్రాహ్మ్యై నమః ఓం చిత్రాంబరాయై నమః

ఓంమహోత్సాహాయై నమః ఓం బ్రహ్మజ్ఞానైకసాధనాయై నమః ఓం చిత్రగంధాయై నమః

ఓం దివ్యాంగాయై నమః ఓం సౌదామన్యై నమః ఓం చిత్రమాల్యవిభూషితాయై నమః

ఓం సురవందితాయై నమః ఓం సుధామూర్త్యై నమః ఓం కాంతాయై నమః

ఓం మహాకాళ్యై నమః ఓం సుభద్రాయై నమః 60 ఓం కామప్రదాయై నమః

ఓం మహాపాశాయై నమః ఓం సురపూజితాయై నమః ఓం వంద్యాయై నమః

ఓం మహాకారాయై నమః ఓం సువాసిన్యై నమః ఓం విద్యాధరసుపూజితాయై నమః

ఓం మహాంకుశాయై నమః ఓం సునాసాయై నమః ఓంశ్వేతాననాయై నమః

ఓం సీతాయై నమః ఓం వినిద్రాయై నమః ఓం నీలభుజాయై నమః 100

ఓం విమలాయై నమః ఓం పద్మలోచనాయై నమః ఓం చతుర్వర్గఫలప్రదాయై నమః

ఓం విశ్వాయై నమః 30 ఓం విద్యారూపాయై నమః ఓం చతురాననసామ్రాజ్యై నమః

ఓం విద్యున్మాలాయై నమః ఓం విశాలాక్ష్యై నమః ఓం రక్తమధ్యాయై నమః

ఓం వైష్ణవ్యై నమః ఓం బ్రహ్మజాయాయై నమః ఓం నిరంజనాయై నమః

ఓం చంద్రికాయ్యై నమః ఓం మహాఫలాయై నమః ఓం హంసాసనాయై నమః

ఓం చంద్రవదనాయై నమః ఓం త్రయీమూర్త్యై నమః 70 ఓం నీలజంఘాయై నమః

ఓం చంద్రలేఖావిభూషితాయై నమః ఓం త్రికాలజ్ఞాయే నమః ఓం శ్రీప్రదాయై నమః

ఓం సావిత్ర్యై నమః ఓం త్రిగుణాయై నమః ఓం బ్రహ్మవిష్ణుశివాత్మికాయై నమః 108

సరస్వత్యష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి

Telugu vratalu -
www.greatertelugu.com


ధూపం : దశాంగం గగ్గులోపేతం సుగంధంచ మనోహరంధూపం

గృహాణ కల్యాణి భక్తిత్వం ప్రతిగృహ్యతామ్

సరస్వత్యై నమః- ధూపమాఘ్రాపయామిఅంటూ అగరువత్తులను వెలిగించి ఎడమచేత్తో గంట వాయిస్తూ కుడిచేత్తో అగరుబత్తిని తిప్పుతూ పొగను దేవికి చూపవలెను.

దీపం : ఘృతావర్తి సంయుక్తం దీపితం దీపమంబికే,

గృహాణ చిత్స్వరూపే త్వం కమలాసనవల్లభే

సరస్వత్యై నమః - దీపం దర్శయామి సాక్షాత్ దీపం దర్శయామి అని మొదట్లో చెప్పిన విధంగా దీపారాధనలో వున్న అదనపు వత్తులలో ఒకదానిని తీసుకొని హారతి వెలిగించే దాంట్లోవేసివెలిగించిగంటమ్రోగిస్తూఆదీపందేవికి చూపుతూ పై శ్లోకమును చదువవలెను.

తరువాత.....నైవేద్యం : అపూపాన్ వివిధాన్ స్వాదూన్ శాలిపిష్టోపపాచితాన్

మృదులాన్ గుడసమ్మిశ్రాన్ సజ్జీరక మరీచికాన్

కదళీపన సామ్రాణిచ పక్వానిసుఫలానిచకందమూలవ్యంజనాని సోపదంశం మనోహరం, అన్నంచతుర్విధోపేతంక్షీరాన్నంచఘృతం దధిశీతోదకం చ సుస్వాదు సుకర్పూరైలాది వాసితం,భక్షభోజ్య సమాయుక్తం నైవేద్యం ప్రతిగృహ్యతాం

సరస్వత్యై నమః - నైవేద్యం సమర్పయామి అని సరస్వతీ మాతకు భక్ష్యభోజ్యములు, పళ్లు, పాయసము మొదలగునవి దేవి వద్ద వుంచి 'ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయస్వాహా, ఓం వ్యానాయస్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం శ్రీ సరస్వతీ దేవ్యైనమః'అంటూ ఆరుమార్లు చేతితో (చేతిలోని ఉద్ధరిణెతో) స్వామికి నివేదనం చూపించాలి. పిదప ఓం శ్రీ స్వామి నైవేద్యానంతరం 'హస్తౌ ప్రక్షాళయామి'అని ఉద్ధరిణెతో పంచపాత్రలోని నీరు ముందు చెప్పిన అర్ఘ్యపాత్ర (పంచపాత్ర కాకుండా విడిగా చెంబులో పెట్టుకొనే నీళ్ల పాత్ర) లో వదలాలి. తరువాత 'పాదౌప్రక్షాళయామి'అని మరోసారి నీరు అర్ఘ్య పాత్రలో ఉద్ధరిణెతో వదలాలి. పునః శుద్ధాచమనీయం సమర్పయామి అని ఇంకొక పర్యాయం నీరు వదలాలి.

తాంబూలం : తాంబూలం చ సకర్పూరం పూగనాగదళైర్యతం,

గృహాణ దేవదేవేశీ తత్వరూపీ నమోస్తుతే ॥

సరస్వత్యై నమః - తాంబూలం సమర్పయామి అని మూడు తమలపాకులు, రెండు పోకచెక్కలు వేసి దేవివద్ద ఉంచాలి. తాంబూలం వేసుకున్నాక నోరు కడుక్కొనుటకు నీరు ఇస్తున్నామనితలుస్తూ,'తాంబూలచరవణానంతరంశుద్ధఆచమనీయంసమర్పయామి'

Telugu vratalu -
www.greatertelugu.com


అంటూ ఉద్ధరిణెతో నీరు అర్ఘ్యపాత్రలో వదలాలి. పిమ్మట కర్పూరం వెలిగించి......

నీరాజనం : నీరాజనం గృహాణ త్వం జగదానందదాయిని,
జగత్తిమిరమార్తాండ మండలే తే నమోనమః ॥

సరస్వత్యై నమః - నీరాజనం సమర్పయామి అని కర్పూరం బిళ్లలను హారతి కుందిలో వేసి ముందుగా దీపారాధనకు వెలిగించిన దీపంతో వెలిగించి, శ్రీ సరస్వతీ మాతకు హారతినీయవలెను.

పుష్పాంజలి : శారదే లోకమాతస్త్వ మాశ్రి తాభీష్టదాయిని
పుష్పాంజలిం గృహాణత్వం మయాభక్త్యా సమర్పితమ్ ॥

సరస్వత్యైనమః-పుష్పాంజలింసమర్పయామిఅనిపువ్వులనుదేవిపైవుంచి నమస్కరించవలెను.

మంత్రపుష్పం : యాకుందేందు తుషారహారధవళా యా శుభ్రవస్త్రాన్వితా
యా వీణా వరదండమండితకరా యా శ్వేతపద్మాసనా
యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభి ర్దేవై స్సదా పూజితా
సామాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేషజాడ్యాపహా ॥

సరస్వత్యై నమః - యథాశక్తి మంత్రపుష్పం సమర్పయామి అని చెప్పుకొని చేతిలోవున్న పువ్వులు, అక్షతలు, చిల్లర దేవి పాదముల వద్ద ఉంచవలెను.

ప్రదక్షిణ నమస్కారాన్ : పాశాంకుశధరా వాణీ వీణాపుస్తకధారిణీ,
మమ వక్త్రే వసే న్నిత్యం దుగ్ధకుందేందు నిర్మలా
చతుర్దశ సువిద్యాసు రమతే యా సరస్వతీ,
చతుర్దశేషు లోకేషు సా మే వాచి వసేచ్చిరమ్ ॥
పాహిపాహి జగద్వంద్యే నమస్తే భక్తవత్సలే,
నమస్తుభ్యం నమస్తుభ్యం నమస్తుభ్యం నమోనమః ॥

సరస్వత్యై నమః - ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి అని చేతిలో అక్షతలు, పువ్వులు తీసుకొని లేచి నిలబడి మూడు సార్లు ఆత్మప్రదక్షిణ చేసి (అనగా తమలో తాము చుట్టూ తిరిగి)దేవికినమస్కరించవలెను.పిమ్మటసాష్టాంగదండప్రణామంచేసి(అనగామగవారుపూర్తిగా పడుకుని తలను నేలకు ఆన్చి, ఆడువారు మోకాళ్లపై పడుకుని కుడికాలుఎడమకాలుపై వేసి) తరువాత దేవిపై చేతిలోనున్న అక్షతలు, పువ్వులు చల్లవలెను.

వాయనదానం : భారతీ ప్రతిగృహ్ణాతు భారతీవై దదాతి చ,
భారతీ తారకోభాభ్యాం భారత్యైతే నమే నమః

Telugu vratalu -
www.greatertelugu.com


సరస్వత్యైనమః-వాయనదానంసమర్పయామి అని శనగలు (నానబెట్టినవి), తాంబూలం (3ఆకులు,వక్క,అరటిపండు),రవికల(జాకెట్టు)గుడ్డ,పువ్వులు, 9 రకముల పిండివంటలు, రకమునకు 9 చొ॥న ఒక పళ్లెములో పెట్టి, మరొక పళ్లెముతో మూసి, కొంగుపైన కప్పి ముత్తయిదువకు బొట్టుపెట్టి ఆమెను సరస్వతీదేవిగా భావించి వాయనమీయవలెను.

పునఃపూజ : ఓం శ్రీ సరస్వత్యైనమః పునఃపూజాంచ కరిష్యే అని చెప్పుకొని, పంచపాత్రలోని నీటిని చేతితో తాకి, అక్షతలు దేవిపై చల్లుతూ ఈక్రింది మంత్రములు చదువుకొనవలెను.ఛత్రం ఆచ్ఛాదయామి, చామరం వీజయామి, నృత్యం దర్శయామి, గీతంశ్రావయామి.సమస్తరాజోపచార, శక్త్యోపచార, భక్త్యోపచార పూజాం సమర్పయామి అనుకొని, నమస్కరిస్తూ ఈక్రింది శ్లోకమును చదువుకొనవలెను.

ఏతత్ఫలం శ్రీ సరస్వతీమాతార్పణమస్తు అంటూ అక్షతలు నీటితోపాటు అరవేణంలో వదలవలెను. పిమ్మట ' శ్రీసరస్వతీదేవతా ప్రసాదం శిరసాగృహ్ణామి ' అనుకొని దేవివద్ద అక్షతలు తీసుకొని తమ తమ తలలపై వేసుకొనవలెను. ఆ పిదప పసుపు గణపతి ఉన్న పళ్లెము నొకసారి పైకి ఎత్తి తిరిగి క్రింద ఉంచి పళ్లెములో ఉన్న పసుపు గణపతిని తీసి దేవుని పీఠముపై నుంచవలెను. దీనిని ఉద్వాసన చెప్పటం అంటారు.

శ్లో॥ యస్య స్మృత్యాచ నోమోక్త్యాతపః పూజాక్రియాదిషు. న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందేతమచ్యుతం మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్ధన, యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే, అనయా ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజాయా చ భగవాన్సర్వాత్మకః శ్రీ సరస్వతీ దేవతా సుప్రీతోవరదోభవతు, శ్రీసరస్వతీదేవతా ప్రసాదం శిరసాగృహ్ణామి అని దేవికి నమస్కరించి ప్రసాదమును స్వీకరించవలెను.

ఇతి పూజావిధానం సమాప్తం.

సరస్వతీ వ్రత కథావిధానము

సూతుండు, శౌనకుడు మొదలగు మునులను చూచి యిట్లనియె :

మహర్షులారా!ఒక ఉత్తమమైన వ్రతము చెప్పెదను వినుడు. ఆశ్వయుజమాస శుక్లపక్ష పాడ్యమి మొదలుకొనితొమ్మిదిరాత్రులుదుర్గాలక్ష్మీసరస్వతులనుపూజింపవలయును లేకవనీసం మూలానక్షత్రము మొదలుకొనియైనను పూజసేయవలయు.అట్లు చేయుటకు శక్తిలేనిచోనవమినాడైనను పూజింపవలయును. మరియు ఈ వ్రతమును ఆచరించువారు ఇహలోకమున నిరంతరము ఐశ్వర్య సంపన్నులై పరంబున దుర్గాలోకంబు చెందుదురు.

Telugu vratalu -
www.greatertelugu.com


అనిన ఋషివర్యులు సూతునింగాంచి 'మహాత్మా!తొల్లి ఈవ్రతమును ఎవరు ఆచరించి సుఖంబు చెందిరి''యని అడుగగా సూతుండు 'మునులారా!కృతయుగమునందు మహాధార్మికుడును,ప్రజాపాలనసమర్థుడును,ఎల్లప్పుడునుఐశ్వర్యముతోతులతూగువాడును, రథగజతురగయుతుండునునగుసుకేతుండనురాజుగలడు.అతనికిఅందమైన గంభీరమైన యౌవన సంపన్నురాలగు సువేదియను భార్య గలదు. అట్టి వనితామణితోకూడి ధర్మము తప్పక ప్రజాపాలన చేయుటచే క్షామము, శత్రువుల వలన భయంబును లేకుండెను.

ఇట్లుండ ఆ నరేంద్రునకును (రాజునకు), అతని జ్ఞాతులకును (దాయాదులు అనగా అన్నదమ్ముల బిడ్డలు) విరోధము సంభవించినందున యుద్ధసన్నద్ధుడై శత్రువులుండు స్థలమునకు పోయి, రథ గజ తురగ పదాదులతో కూడి యుద్ధమొనర్చెను. ఆ ఘోరమైన సమరమున సుకేతుడు శత్రువులచే కొట్టబడి నిలువజాలక పరుగెత్తి పోవుచుండెను. ఇట్లు పోవుచుండెడి సుకేతుని అతని భార్యచూచి ఓహో!నా భర్త ఇట్లు పరుగెడుచున్నాడనగా యుద్ధములో నిలువలేకనే కదా అటువంటి సమయమున మన మిచట నిలువకూడదని తలచి, ఆ సువేదియు భర్త ననుసరించిపోయెను.ఈవిధంగా ఇరువురును చాలా దూరము పోయి ఒక అరణ్య ప్రాంతమును ప్రవేశించి ఆకలితో అలమటించుచు నివసించియుండ, కొలది రోజులకా రాజశ్రేష్ఠుడు వ్యాధిపీడితుండై నడచుటకు గూడ శక్తిలేక యుండెను. అంత నా రాజపత్ని మిగుల దుఃఖిస్తూ భర్తను తన తొడమీద పెట్టుకొని శోకించుచు ఆవనమునసంచరించుచుండఆంగీరసమహర్షి ఆ వనితామణి చెంతకు వచ్చి యిట్లనియె. ఓ నారీతిలకమా!నీకు క్షేమము గలుగును గాక!దంపతులుగా నుండెడు మీరు ఎవ్వరు, ఎచ్చట నుండువారు, ఇచ్చటికి ఎందుకు వచ్చిరి?రాజ్యంబును, బంధుజనంబులను వదలి ఒంటరిగా ఆకలిచే పీడింపబడుచు ఈ వనమునందు ఏల సంచరించుచున్నారు? అని అడుగగా ఆమె మాటాడుటకు నోరాడక బొటబొట కన్నీరు నించి భోరుమని ఎలుగెత్తి వెక్కి వెక్కి యేడ్వసాగెను.అంత ఆ ముని 'ఓ వనితారత్నమా!దుఃఖమునొందకుము. లోకంబున మానవులు దుఃఖము నొందుటచే కార్యమును సాధింపబోరు, కావున మీ దుఃఖమును పోగొట్టెదను చెప్పు'మని దుఃఖోపశమనం బొనర్చి యడుగగా ఆ సువేది ఇట్లనియె.'మునివర్యా!ఈతడు నా పెనిమిటి (భర్త). ఇతండు రాజ్య పరిపాలనము సేయుచుండ కొద్దిరోజులకు ఇతనికిని, జ్ఞాతులకును (అన్నదమ్ముల బిడ్డలు) విరోధము సంభవించెను. అంత ఇరు తెగలవారును పెద్ద యుద్ధము కావించిరి.

Telugu vratalu -
www.greatertelugu.com


ఆ కయ్యమున శత్రువులు మిగుల బలపరాక్రమశాలురై అనేక ఆయుధములను ప్రయోగింపగా ఇతడు ఆ బాణముల దెబ్బల కోర్వజాలక రాజ్యమునందు ఆశను వదలి ఈ అడవికి పరుగెత్తి వచ్చుచుండ నేనుం గూడ వచ్చితి, కావున ఓ మహాత్మా! మరల మాకు రాజ్యమును, పుత్రసంతానమును కలుగుటకు ఉపాయమును చెప్పు'మని అనే కవిధముల ప్రార్థింప, ఆంగీరస మహర్షి యిట్లనియె:ఓ పుణ్యవతీ!నాతో కూడి రమ్ము. ఇదిగో అతి సమీపమున పంచవటీ తటాకమునందు (సరస్సు) దుర్గాక్షేత్రంబున్నది. అచ్చట దుర్గాదేవి సన్నిహితురాలై యున్నది. ఆమ్మహాదేవిని నీవు భక్తియుక్తురాలవై పూజించినమీకుమరలరాజ్యమునుపుత్రపౌత్రాభిసంపదయును కలుగు'నని చెప్పినంతనే ఆ సువేది భర్తను మోసికొని ఆంగీరస మహర్షి కడకు తీసికొనివచ్చెను.ఆ మహర్షియు సువేదిని భర్తతోడ స్నానము చేయుమనిన ఆ పతివ్రతయు స్నానము చేసి వస్త్రములను ఎండబెట్టుకొని వచ్చినతోడనే ఆంగీరస మహర్షి సువేదిచే దుర్గా సరస్వతీ దేవతలను షోడశోపచారములతో పూజ చేయించెను.ఇట్లు సువేది ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలుకొనితొమ్మిదిదినములుపూజచేసి, పదియవ దినమున ఉదయముననే మేల్కొని స్నానముచేసిపాయసాన్నముచే'దుర్గాదేవి'యనెడు మంత్రము నుచ్చరించుచు హవనం బొనర్చి (యజ్ఞం చేసి) ఆంగీరస మహర్షికి దంపతీ పూజచేసి వారి అనుగ్రహము వలన దశదానాది వివిధ దానములను చేసి యథావిధిగ వ్రతమును పరిసమాప్తి చేసి ఆంగీరస మహర్షితోడ వారి ఆశ్రమమునకు సువేది భర్తతోడ పోయెను.ఆచట కొన్నిదినములు సుఖముగ వాసము చేయుచుండగ దుర్గా సరస్వతి వ్రత మొనర్చిన మాహాత్మ్యము వలన ఆ సువేది గర్భంబు ధరించి పదియవమాసమున ఒక పుత్రుని కనెను. అంతట ఆంగీరస మహర్షి ఆ బాలునకు జాతకర్మాది సంస్కారము (బారసాల, నామకరణము) లొనర్చి సూర్యప్రతాపుండను పేరు పెట్టించి ఐదేండ్లు గడచిన పిదప విద్యాభాసము చేయించెను. అంత ఆ బాలుడును సకల శస్త్రాస్త్ర విద్యల నేర్చుకొని యౌవనంబు వచ్చినతోడనేమహర్షిచేఅంగీకారముతీసికొనిశత్రువులపైకిసమరమునకు(యుద్ధమునకు) పోయి, తీవ్రముగా యుద్ధము చేయగా శత్రువులు బాలుండగు సూర్యప్రతాపుని తోడ పోరాడలేకపరుగెత్తిపోయిరి.అంతఆబాలుడుతనరాజ్యమునుమరలపొంది,తల్లిదండ్రులను తీసికొనిపోయిసుఖముగరాజ్యపరిపాలనంబొనర్చుచుండెను.సువేదియునుప్రతివత్సరమును దుర్గాసరస్వతులపూజించుచుఇహలోకమున పుత్రపౌత్రాది సంపదలతో సుఖముగనుండి అనంతరమున స్వర్గ ప్రాప్తి పొందెను.కావున ఈ వ్రతమును బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రులునుం జేయందగును. మరియు ఈ కథను వినువారును, పఠించువారును సకల పాపవిముక్తులైయిహలోకమునసర్వసుఖములననుభవించిపిదపపరమపదంబు నొందుదురు.

సరస్వతీ వ్రతకథ సమాప్తము